

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 8 సెప్టెంబర్ 2025 9 పేజీలు


## చేతివ్రాత...
# చరిత్ర సృష్టించేలా..



- అక్షరాల అందం..ఆలోచనలకు ప్రతిబింబం.. ఇంగ్లీష్ చేతివ్రాత
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వినూత్న ప్రయోగం..
- విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి చేతి రాత పోటీలు..
- కలెక్టర్ నిర్ణయంతో సర్వత్ర హర్షాతిరేకం...
- తెలంగాణలో మోడల్ గా నిలిచిపోనున్న కరీంనగర్ జిల్లా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో శతాబ్దాలుగా ఎంతో విలువైనదిగా భావించిన మన చేతివ్రాతకు దాదాపుగా దూరమవుతున్నాం. ఈ రోజుల్లో మనం రాయడం దాదాపు మానేశాం. విద్యార్థులు సైతం రాయడానికి ఇబ్బంది పడుతున్నారు. బాల్యం నుండి బలపం పట్టే చేతులు సెల్ ఫోన్లకు బలవుతున్నాయి. పెన్సిల్, పెన్ పట్టే చేతులు (మిగతా 2లో)





## జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు
# ఉపాధ్యాయులు కృషి చేయాలి

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- 60 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని 4074 మంది ఉపాధ్యాయులకు గాను 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో ఆదివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతతో విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తారని వివరించారు. క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను ప్రభుత్వం (మిగతా 2లో)

# సమిష్టి కృషితో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

- జిల్లా ఎస్పి అశోక్ కుమార్
- క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**సూర్య జగిత్యాల:**

2లో





## కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది బీఆర్ఎస్..
# కుంగింది వారి హయంలోనే

- కొందరు కాళేశ్వరం లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు కడుతున్నారు
- కుంగిన మెడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్ ఫోటోలు ఫ్లెక్సీలో కట్టాలి
- మేడిగడ్డ పనిచేయకపోయినా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయి
- ఆ ప్రాజెక్టు వద్ద నీళ్లు నిలిపితే ఎన్నో గ్రామాలు ముంపునకు గురవుతాయి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ కన్వెన్షన్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ప్యాకేజి కింద 1,550 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది బీఆర్ఎస్ అని, కుంగింది (మిగతా 2లో)



# కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత



**సూర్య మల్యాల**

చంద్రగ్రహణం సందర్భంగా ప్రము ఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయు స్వామి ఆలయ ప్రధాన ద్వారానికి ఆలయ అధికారులు అర్చకుల సమక్షంలో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు తలుపులు మూసి వేశారు. తిరిగి గ్రహణం అనంతరం సోమవారం ఉదయం సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి పుణ్యావాచనం సంప్రోక్షణ తిరుమంజనము ఆరాధన అనంతరం 7 గంటల నుంచి యధావిధిగా భక్తులు స్వామివారి దర్శించుకోవచ్చు అని ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 8 సెప్టెంబర్ 2025



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ కుటుంబానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆర్థిక సహాయం అందించగా ఆదివారం దానిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఇమ్మడి దయాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ లు అందించారు. మృతుని కుటుంబ పరిస్థితిని అరవింద్ బల్మూరి వెంకట్‌కు తెలియజేయగా ఆయన స్పందించి ఆర్థిక సహాయం పంపించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, సందీప్, కాట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బిక్షపతి, యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు, నాగరాజు, సురేందర్, అమర్, కాంగ్రెస్ నాయకులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల చేతి వ్రాత పోటీలు

**సూర్య, వీణవంక**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మా నగర్ పారామిత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్‌లో వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్.వివేక్,డి.రజిని, జె.శ్రీనిత్య, కే.సింధుజ, డి.వైశాలిలు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కొల్ల రాజిరెడ్డి, లైబ్రేరియన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలి

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్.టి.యు వినతి**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల స్కూల్ అసిస్టెంట్ పదోన్న తులతో ప్రాథమిక పాఠశాలలో చాలా ఎస్జీటీ పోస్టులు ఖాళీ అయ్యాయని, వాటిని తాత్కాలికంగా వెంటనే స్థానిక అర్హత గల విద్యావంతులను విద్యావాలంటీర్లుగా నియమించి భర్తీ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యారంగానికి ప్రాథమిక పాఠశాలలు మూలం కాబట్టి ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పరిగణనలోకి తీసుకోకుండా 50 మంది విద్యార్థులు దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక హెడ్మాస్టర్, ఐదుగురు సబ్జెక్టు టీచర్లను నియమించాలని, వీలుకాని పక్షంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో అన్ని సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా స్థానిక విద్యా వాలంటీర్లతో నైనా భర్తీ చేయాలని వారు కోరారు. ఇటీవల జరిగిన పదోన్నతులలో జాయిన్ కాకుండా మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ పోస్టులను తర్వాతి అర్హత గల వారికి వెంటనే పదోన్నతి ప్రక్రియ చేపట్టి భర్తీ చేయాలన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి రాష్ట్రపతి ఉత్తర్వులు ౹ జి.ఓ 2018 కంటే ముందు పాత ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన నియామకమైన వారిని బదిలీ ప్రక్రియ ద్వారా రానున్న నాలుగైదు సంవత్సరాలలో ఉపాధ్యాయులను వారి వారి స్వంత జిల్లాలకు పంపేలా శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వారితో రాష్ట్ర కార్యదర్శి పాలేపు శివరామకృష్ణ ఉన్నారు.

## ప్రజాకవి కాళోజి నారాయణరావు సాహిత్య పురస్కారాన్నిస్వీకరించిన కవి కొత్త అనిల్ కుమార్

**సూర్య, కరీంనగర్**



హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో త్రివర్ణ ఫౌండేషన్ – ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి సమితి అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మహాకవుల జయంతోత్సవం, దక్షిణ భారత భాషా కవి సమ్మేళనంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ కు చెందిన కవి కొత్త అనిల్ కుమార్ కు ప్రజాకవి కాళోజి నారాయణరావు సాహిత్య పురస్కారాన్ని, అన్నాడి గజేందర్ రెడ్డికి గుర్రం జాషువా పురస్కారాన్ని ప్రధానం చేశారు. ముఖ్యతిథి సిధారెడ్డి మాట్లాడుతూ మహకవులను గుర్తు చేసుకుంటూ “తడి లేని వారు కవులు కాలేరు, కంటి చెమ్మ లేని వాడు కవి కాదు. దాశరథి,కాళోజీ, సినారె, జాషువా,గురజాడల జయంతి జరపడం స్ఫూర్తిదాయకం“ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎమ్మెల్సీ ఇక్బాల్, బైస దేవదాస్, దొమ్మటి శంకర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ**

**సూర్య, జగిత్యాల**



గత నెల 27వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు.గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.



## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మట్కాం నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గామ ప్రభాకర్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పల్ల దేవయ్య, మోతె శివకుమార్, ఎడ్ల దేవరాజు, గామ అంజయ్య, పల్ల తిరుపతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణలో 3.28 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 2 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోత కొనగుతుం ది.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్‌లో 3.28 టిఎంసి నీరు చేరుకోవడంతో నిండుకుండలా తలపిస్తుంది. మిడ్ మానేరు నుండి 6600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా,11వ ప్యాకేజీలోని రంగనాయక రిజర్వాయర్‌కు 6600ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

## నేడు ఓటర్ తుది జాబితాపై సమావేశం

**- ఎంపీడీవో జయశీల**

**సూర్య, బోయినపల్లి**

సోమవారం రోజున ఉదయం 11:00 గంటలకు బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయము నందు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మండల స్థాయి అధ్యక్షులు కార్యదర్శులు నాయకులతో స్థానిక సంస్థల 2వ సాధారణ ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల యొక్క తుది జాబితా ప్రకటన కొరకు ఏమైనా అభ్యంతరంల స్వీకరణ గురించి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు. సకాలంలో హాజరు కాగలరని కోరనైనది. ఎంపీడీవో భీమ జయ శిల తెలిపారు.

## సామాజిక సేవలో యువత ముందుండాలి

**సూర్య, మేడిపల్లి**



అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని, సామాజిక సేవలో యువత ముందుండాలని ఆదివారం రోజు మేడిపల్లి మండలంలో పర్యటించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో నీ స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో హైమాస్ లైట్ ను ప్రారంభించారు. పసుల జాతరలో భాగంగా మండల కేంద్రంలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఈత చెట్లను నాటే కార్యక్రమంలో పాల్గొని ఎస్సారెస్పీ కెనాల్ ప్రాంతంలో ఈత చెట్లను నాటారు.మండలంలోని కట్లకుంట గ్రామంలో ఆ గ్రామ నివాసి శ్రీపతి శ్రీనివాస్ తన తండ్రి శ్రీపతి గంగారాజం జ్ఞాపకార్థం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన గేటు, విద్యార్థుల సౌకర్యార్థం ప్రొజెక్టర్, స్మార్ట్ టీవీ, సౌండ్ సిస్టం లను వితరణ చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీపతి శ్రీనివాస్ సేవలను కొనియాడారు. యువకులు సేవారంగంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, కాలేజ్ కమిటీ చైర్మన్ మార్గం సర్వారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరుమడ్ల నరసయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లాజర్, జిల్లా రమేష్, యూసుఫ్, వెల్మ నవీన్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు లు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### అర్హులకు ఇండ్లు ఇవ్వాలని

## మంత్రి అడ్లూరికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్‌కి ఆదివారం వచ్చిన ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన వినతిపత్రం అందజేశారు. జగిత్యాల పట్టణానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో ఇళులేని నిరుపేదలను గుర్తించి నూకపల్లి రెవెన్యూ పరిధిలో దాదాపు 100 చదరపు గజాలలో కేటాయింపు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం ఆర్థిక ఇబ్బందితో మధ్యంతరంగా నిలిచిపోయా



యి. 2014లో ఏర్పడిన ప్రభుత్వం మంజూరు అయినటువంటి దాదాపు 2000 వరకు ఓపెన్ ప్లాట్స్‌తోపాటు ఇతర యదస్థితిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను తొలగించి డబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది అని వినతి పత్రంలో వివరించారు. ఆగస్టు 4వ తేది రోజున ప్రజావాణిలో స్వయంగా కలెక్టర్‌కు మా దృష్టికి వచ్చినవి లిస్ట్ ఇచ్చి వేరిఫికేషన్ చేయాలని కోరడం జరిగింది అన్నారు. ఇంత వరకు మున్సిపల్ ఆఫీస్ కానీ రెవెన్యూ అఫీస్‌కి కానీ వేరిఫికేషన్ కోసం పంపడం జరగలేదు అని తెలిపారు. తక్షణమే కలెక్టర్‌తో మాట్లాడి వేరిఫికేషన్ చేసి అర్హులకు ఇండ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. 2 సంవత్సరాలు అవుతున్న డబల్ బెడ్రూమ్‌లో నివసించని వారి అనర్హులుగా గుర్తించి అర్హులకు డబల్ బెడ్రూమ్ కేటాయించాలి అని కోరారు.

## వైభవంగా అనంత పద్మనాభ స్వామి జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ఐలాపూర్‌లో అంగరంగ వైభవంగా కోటి వత్తుల కార్యక్రమం నిర్వహించారు. కొండంత భక్తితో, కోటి వత్తుల కాంతిలో వెలిగిపోయిన ఐలాపూర్ గ్రామంలో శ్రీ అనంత పద్మనాభ జయంతిని పురస్కరించుకొని అనంత పద్మనాభ స్వామి ఆలయాలలో కోటి దీపాలు వెలిగించడం అనంత పద్మనాభ స్వామి ఆలయాలలో ఆనవాయితీగా వస్తుంది, పురాతన అనంత పద్మనాభ స్వామి దేవాలయం మండలంలోని ఐలాపూర్ గ్రామంలో వెలసి ఉండడం విశేషం, కోవెలలో భక్తులు అనంతపద్మనవసరం జయంతి పురస్కరించుకొని కోటి దీపాలను వెలిగించుకొని ఆనవాయితిని కొనసాగించారు. భక్తులు ధ్వనుల మధ్య, ఈరోజు కోటి వత్తుల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులు ఈ అద్భుత ఘట్టాన్ని



తిలకించి పులకించిపోయారు.

**- భక్తుల కోటి వత్తుల కాంతులు**

ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు తమ చేతులతో కోటి వత్తులను వెలిగించి స్వామివారికి సమర్పించారు. భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగిస్తున్న భక్తుల దృశ్యం ఆ దేవస్థాన ప్రాంగణాన్ని దివ్య తేజస్సుతో నింపేసింది. ప్రతి ఒక్కరి ముఖంలో స్వామివారిపై ఉన్న అచంచలమైన విశ్వాసం, అంకితభావం స్పష్టంగా కనిపించింది. ఈ కోటి వత్తుల కార్యక్రమం తెలంగాణలో ఈ ఒక్క దేవాలయంలో మాత్రమే నిర్వహించడం దీని విశిష్టతను చాటిచెబుతోంది. నిత్య ఉత్తర ద్వార దర్శనం శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం కేవలం కోటి వత్తుల కార్యక్రమం తోనే కాకుండా, దాని అద్భుతమైన నిర్మాణ శైలి, పవిత్రత వల్ల ఎంతో ప్రత్యేకమైనది. ఈ దేవస్థానంలో స్వామివారు నిత్యం ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనం ఇవ్వడం ఒక అరుదైన విశేషం. ఇలా ప్రతిరోజూ ఉత్తర ద్వార దర్శనం లభించడం భక్తులకు లభించే గొప్ప వరం. ఈ ప్రత్యేకత వల్లనే ఆలయానికి నిత్యం భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. మొత్తంగా, భక్తితో వెలిగించిన కోటి వత్తుల వెలుగులో శ్రీ అనంత పద్మనాభ స్వామి క్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో శోభాయమానంగా వెలిగిపోయింది. ఈ కార్యక్రమం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, భక్తులు స్వామివారిపై తమకున్న అపారమైన ప్రేమను, భక్తిని చాటి చెప్పే సంప్రదాయమే ఒక గొప్ప ఉదాహరణ అని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనంతగిరిధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలకు, అనాథలకు సేవ చేయాలి

### - జగిత్యాల జిల్లా ఆవోపా అధ్యక్షుడు, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలకు, అనాథలకు సేవ చేయాలని జగిత్యాల జిల్లా ఆవోపా అధ్యక్షుడు, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళులు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ అంబేద్కర్ ఆనాటి కాలంలో మహర్ కులంలో జన్మించిన వారిని అంటరాని వారిగా ఎన్నో అవమానాలకు గురయ్యారు. తన



కులంలో పుట్టిన ఎవరు చదువుకోలేదు. కానీ తండ్రి బ్రిటిష్ ఆర్మీలో పని చేస్తూ చదువు విలువ తెలుసుకొని కుమారుడి చదువుకు ప్రోత్సహించారు. కానీ పాఠశాలలో అవమానాలు ఎదురుకొన్నారు. బరోడా మహారాజ్ ఆర్థిక సహాయంతో లండన్ వెళ్లి న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన ఆయన బడుగు బలహీన, మైనార్టీ హక్కుల రక్షణ కోసం జీవితం దారపోశారు. రాజ్యాంగం రచన కమిటీ సభ్యులుగా వారి కృషి అనిర్వచనీయం. జగిత్యాల వాసవి వివాహ వేదిక ద్వారా 404 ఉచిత వివాహాలను కుదిరించటం, రక్త దానం, ఇతర సేవ కార్యక్రమలు చేపడుతున్నామని తెలిపారు. రాజేశుని గుట్ట జగిత్యాల దగ్గర అనాథ శరణలయం నిర్వహిస్తున్నామని వారి మంచి చెడులతో పాటు, సభ్యుల సహకారంతో మరణానంతరం అంతిమ సంస్కారాలు చేపడుతున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో శ్రీనివాస్ సేవలకు గాను 2012 లో స్టేట్ పోలీస్ సేవా పథకం, 2019 స్టేట్ పోలీస్ ఉత్తమ సేవా పథకం, 2025 ఇండియన్ పోలీస్ మెడల్ పథకాలు వరించాయని కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్టాఫర్, కాయితి శ్రీని వాస్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, గంప రాజేందర్, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, జవ్వాజి శంకర్, నల్ల సురేష్, కూర్మాచలం ఉమామహేష్, మల్లేపల్లి రాజేష్ ప్రవీణ్, ఉప్పులంచ శ్రీనివాస్ రిపోర్టర్ తెలంగాణ శక్తి, గోడజాన్, మానేరు సురేష్ 6 టివి రిపోర్టర్, జైపాల్ రెడ్డి, సుంకరపల్లి అశోక్, పాంపట్టి శ్రీధర్, శివ సాయి, కుంటాల వెంకటరమణ, ప్రసాద్, భాస్కర్ తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ %ఆ%ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్ రావు,వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, ధనూరి సాయికృష్ణ, చెన్నూరి శ్రీధర్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం మండల నూతన అధ్యక్షులుగా గాజెంగి అశోక్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి సంబంధించిన నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ఆదివారం మండల నూతన అధ్యక్షులు గాజెంగి అశోక్ కు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం,మండల ఉపాధ్యక్షులు బోగ రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి పారిపెల్లి నారాయణ, కోశాధికారి ఎనుగందుల గణేష్,సహాయ కార్యదర్శి కడకుంట్ల మనోహర్, ప్రచార కార్యదర్శి శ్రీపతి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు పారిపెల్లి సత్యనారాయణ, గాజంగి దుబ్బరాజం,చిలుక సంజీవ్, వాసల రమేష్, మిట్టపల్లి రాజేందర్, సామల్ల మహేష్, అనుమల్ల భూమేశ్వర్, చిలువేరి రామస్వామి, గాజంగి వెంకటేష్ పాల్గొన్నారు.

## డిటిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




డిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన గర్ల్స్ హై స్కూల్ జగిత్యాల లో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఏ నరేందర్ గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా పదోన్నతిపై మంచిర్యాల జిల్లా వెళ్ళినందున జిల్లా శాఖ కార్యదర్శిగా ఉన్న గట్ల సంతోష్‌ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి డి.శ్యామ్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఏ.నారాయణ రెడ్డి హాజరైనారు. జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రామేశ్వర్, రవీందర్ రెడ్డి, పద్మ కార్యదర్శులుగా రాజేందర్ గంగరాజన్, నీలం సంపత్,అడిట్ కమిటీ కన్వీనర్ హరికృష్ణ, సాగర్ హాజరైనారు.

## శ్రీరామ ఆదర్శ జీవన ప్రచార రథయాత్రకు ఘన స్వాగతం

**సూర్య, రాయికల్**



మైతాపూర్ గ్రామంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ ఆదర్శ జీవన ప్రచార రథయాత్ర రామ రథానికి గ్రామ ప్రజ లు ఘన స్వాగతం పలికారు. హనుమాన్ విగ్రహం సమీపం నుండి ప్రారంభమైన ఈ రథయాత్రకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. గ్రామ పురవీధుల గుండా రామ రథంను ఊరేగించారు.

# నియోజకవర్గ ప్రజలందరూ, నా కుటుంబ సభ్యులే

## - గణేష్ శోభయాత్రలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ.**



యైటింక్లయిన్ కాలనీ సింగరేణి కార్మికక్షేత్రమైన 8వ కాలనీలో వాడవాడలా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో కొలువై, 9 రోజుల పాటు భక్తజనులు అర్పించిన నైవేద్యాలను జరిగించి, ప్రత్యేక పూజలు అందుకు న్న గణనాథులు, శుక్రవారం నిమజ్జనానికి తరలి వెళ్లారు. 10వ రోజు సాయంత్రం పట్టణ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్య సహకారంతో స్తానిక వాటర్ ట్యాంక్ కూడలిలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా, 81 గణనాథులు శోభ యాత్రతో బయలుదేరి గోదావరి నదికి తరలి వెళ్లారు. మజ్జన శోభ యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ పాల్గొని స్తానిక ప్రజలను, భక్తజనులు ఉద్దేశించి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాకే, రాష్ట్ర ప్రజలు అన్ని రకాల సౌకర్యాలు, వసతులు, సుఖసంతోషాల మధ్య పర్వదినాలు, శోభయాత్రలు జరుపుకుంటున్నారన్నారు. ఇక పోతే రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల సహకారాలతో, రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని, పట్టణ ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడం జరుగు తుందని, నియోజకవర్గ ప్రాంత ప్రజలందరూ. నాకుటుంబ సభ్యులన్నారు. అందులో బాగానే సింగరేణి కాలనీలైన 8వ కాలనీ, పోతన కాలనీల్లో కూడా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు, సింగరేణి ఏరియా యాజమాన్యం పూర్తి సహకారా న్ని అందిస్తుందని ఆయన ప్రశంసించారు. ఇంకా ఈ నిమజ్జన శోభ యాత్రలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య, డీజీఎం పర్సనల్ పి.అరవింద్ రావ్. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వి.హెచ్.పి నాయకులు ముత్యాల బాలయ్య, బిజెపి నాయకు లు మూకిరి రాజు, ఆకుల శశి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి రాజేశ్, బి.శంకర్ నాయక్, జక్కుల దామోదర్, చాట్ల సదానందం, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గల ప్రగతి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా భారతదేశానికి సేవలందించారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో పవిత్రమైనదని, సమాజం మొత్తం కూడా గురువులను గౌరవిస్తుందని, మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అని అంటారన్నారు. మన సాంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత పూజించబడేటటువంటి వ్యక్తి ఉపాధ్యాయులు అని, అందుకే ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో పవిత్రమైనదని, దీనినీ కాపాడేటటువంటి బాధ్యత మనందరి పైన ఉందని విద్యార్థులకు తెలియపరిచారు. అదే విధంగా గురువులను గౌరవించడం విద్యార్థుల మొదటి ఉత్తమ లక్షణమని, ప్రతి ఒక విద్యార్థి తమ ఉపాధ్యాయుల సూచనలను పాటించి జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి గోవర్ధన్ రావు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరహరిని కలిసిన...సింగరేణి బీసీ నేతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, ఆలయ ఫౌండేషన్, ఫౌండర్ & చైర్మన్ పరికిపండ్ల నరహరి ని బసంత్ నగర్ లోని వారి నివాసంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. బిసి హక్కుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, ఆర్జీ-1 ప్రెసిడెంట్ వసంత్ కుమార్, జనరల్ సెక్రటరీ దేవా చారి, బీసీ నాయకులు సారంగపాణి, అరుకాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మండలం శివపల్లి లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు తన నివాసంలో పలు గ్రామాలకు సంబందించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో మిగిలి ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్, సంఘాల భవన నిర్మాణాలు, పలు అభివృద్ధి పనులపై తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని చెప్పారు.నాయకులు,కార్యకర్తలకు తెలిపి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎండి-320లో పాల్గొన్న మారుతి

**సూర్య, సెంటినరీ కాలనీ**




హైదరాబాద్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ 320 ఆధ్వర్యంలో ఎండి-జిఎల్ టి కో-ఆర్డినేటర్ లయన్స్ డా.ప్రకాష్ రావు, ఎండి.కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ రాజేంద్ర ప్రసాద్ తెలంగాణ లో ఉన్న అన్ని లయన్స్ క్లబ్ ల ప్రెసిడెంట్ లతో లక్డికాపూల్ హెూటల్ హాంప్షైర్ ప్లాజా హెూటల్ లో నిర్వహిస్తున్న ప్రెసిడెంటల్ అకాడమీ 2025 మీటింగ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ తరఫున క్లబ్ ప్రెసిడెంట్ లయన్ మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రముఖులు , జిల్లా గవర్నర్ లు, కోఆర్డినేటర్ లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలి, సేవా కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించాలనే అంశంపై వివిధ రకాల సలహాలు, సూచనలు చేశారు.

## ఖిల్లాలో రిటైర్డ్ ఉద్యోగుల పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్, మానకొండూరు ప్రాంతానికి చెందిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఆదివారం రామగిరి ఖిల్లా లో పర్యటించారు. రామగిరి ఖిల్లాలో పురాతన కట్టడాలను, పర్యావరణాన్ని తిలకించడానికి ఇక్కడికి రావడం జరిగింది. పర్యాటక కేంద్రంగా మార్చితే బాగుంటుందని అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ దొంత శ్రీనివాస్, రిటైర్డ్ ఏఎస్ఐలు కొట్టే దామోదర్ రావు, తమ్మన వేణి కొమరయ్య, కుంభాల లింగయ్య,ఎస్. లక్ష్మరెడ్డి, ఎం.సత్యనారాయణ రెడ్డి, వి.దామోదర చారి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్ ఆది వరాహ స్వామి ఆలయం మూసివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ సహజ స్వయంభు క్షేత్రమైన ఆది వరాహ స్వామి ఆలయాన్ని అర్చకులు ఆదివారం మూసివేశారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేశారు. కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గల ఆలయాలను కూడా మూసి వేయడం జరిగింది. ఆది వరహా స్వామి దేవాలయమును సోమవారం నుండి యధావిధిగా శ్రీ స్వామి వారి సేవలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ కోసన కాంత రెడ్డి తెలిపారు. అలాగే రామగిరి మండలంలోని వివిధ దేవాలయాలను చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు.

## మండల ఉపాధ్యక్షుడి కీ ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆర్ఎంపి పిఎంపి సంఘం నూతన ంగా మండల ఉపాధ్యక్షుడిగా సుంకే ప్రవీణ్ ఎన్నికైన సందర్భంగా ఆదివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామం లోని ఆర్ఎంపి భవన్ లో మండల అధ్యక్షుడు బొద్దుల జగదీశ్వర్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి మండల జనరల్ సెక్రెటరీ గండి పైడయ్య, కోశాధికారి సందీప్, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## విధులలో చేరిన నైనీ జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ నైనీ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ గా దెబ్బులాల్ బైద్య విధులలో చేరారు. ఒరిస్సా రాష్ట్రము లో అంగోల్ జిల్లాలో నైనీ ప్రాజెక్టు ఉంది. రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం గా పనిచేస్తున్న ఆయనను అక్కడికి బదిలీ చేశారు. విధులలో చేరిన ఆయనకు పలువురు అధికారులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.

యూరియా అధిక మొత్తంలో సరఫరా చేసేలా మంత్రి పొన్నం పటిష్ట చర్యలు

## రైతులు ఆందోళన చెంద్దావద్దని చెందవద్దని పిలుపు

**సూర్య, కరీంనగర్**



సైదాపూర్జి రైతులకు సరిపడా యూరియాను అధిక మొత్తంలో సరఫరా చేసేలా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నారని,రై తులు ఎవరు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ రైతులకు ధైర్యం చెప్పారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెనక్కే పల్లిలోని సొసైటీ వద్ద యూరియా బస్తాల పంపిణీని ముత్యాల మల్లేష్ యాదవ్ పర్యవేక్షి ంచారు.యూరియా బస్తాల పంపిణీ వద్ద ఉన్న సీఐ వెంకట్ గౌడ్,ఎస్ఐ తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారి వైదేహి, ఏఈవో వంశీలను యూరియా పంపిణీలో గల ఇబ్బంది పరిస్థితులను అడిగి తెలు సుకున్నారు.అనంతరం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు కావలసిన ంత యూరియా వస్తుందని రైతులు సహనం కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ తో ఎప్పటికప్పుడు మాట్లాడు తున్నారని,యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా యూరియాను పంపిణీ చేయాలని వారు అధికారులను కోరారు.

# గ్రామాల అభివృద్దే ఎమ్మెల్యే విజయ రమణారావు లక్ష్యం

## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పనిచేస్తు న్నారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామం నుంచి పెద్దరాతుపల్లి గ్రామానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూ 10 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కునారం గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్యలు హాజర య్యారు.రూ 10 కోట్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ టపాసులు, పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లా డుతూ కూనారం-పెద్ద రాతుపల్లి గ్రామానికి బీటీ రోడ్డు దశాబ్దాల కళ అని, ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఏ ఒక్కరు కూడా రోడ్డు గురించి పట్టించుకోలే దన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక దృష్టితో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కూనారం-పెద్దరాతుపల్లి గ్రామాలకు ఏడున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ 10 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో మంతిని, ముత్తారం, మండలాలతో పాటు పెద్దరాతుపల్లి, ఎదులపూర్, గ్రామాల ప్రజలు పెద్దపల్లి వెళ్లడానికి దూరం తగ్గుతుంద న్నారు. కూనారం గ్రామం నుంచి పెద్ద చెరువు మీదుగా జాఫర్ ఖన్ పేట గ్రామనికి బీడీ రోడ్డు నిర్మాణానికి రెండున్నర కోట్లతో అతి త్వరలో ఎమ్మెల్యే రోడ్డును మంజూరు చేస్తున్నార న్నారు. సంవత్సర కాలంలోనే పెద్దపెల్లి నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యే విజయ రమణారావుకే దక్కుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలందరు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచులు డోకెన విజయ -మొగిలి, మాదాసి సతీష్, ఒరుగంటి కొమురయ్య ,మాజీ ఎంపిటిసి సాధనవేన రాజేశ్వరి -కొమరయ్య, నాయకులు పెండం శ్రీనివాస్, కుంభం కుమార్, కాంపల్లి శ్రీకాంత్, గొర్ల శ్రీనివాస్, కలవేన రమేష్, వెల్తూరి రమేష్, ఉప్పుల శ్రావణ్,కుమార్, బండారపు మల్లయ్య గుణాకర్ రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

**- ఈ నెల 10న అన్ని విద్యాసంస్థల్లో పోటీలు - 8వ తరగతి నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థుల వరకు**

**- పి.వెంకటస్వామి, నూక రమేష్ పిలుపు**

సూర్య, సెంటినరీ కాలనీ

శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదీన అన్ని విద్యాసంస్థల్లో 'తెలం గాణ రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు - 20 25' లను నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట స్వామి, 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత ప్రవేశంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు 8, 9, 10వ తరగతి పాఠశాల స్థాయి విద్యార్థు లకు "కృతజ్ఞత - పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశం ఉంటుందని, అలాగే ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు "వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుం ది.." అనే అంశంపై పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదిన ఉదయం 11.00 నుంచి 11.45 నిమిషాల వరకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.



జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు వెల్లడించారు. అయితే విద్యార్థి వ్యాసరచన లో కేవలం ఒక్కసారి మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మొదటి మూడు ఉత్తమ పత్రములు ఆ పై స్థాయికి పంపబడతాయని, పోటీలలోని అన్ని అంశములలో తుది నిర్ణయం నిర్వాహకులదేనని నూక రమేష్ స్పష్టం చేశారు.

**- ఆ పోటీలు నిర్వహించే విద్యాసంస్థలు**

8వ కాలనీలోని శ్రీ సత్యసాయి సేవా సమితి పరిధిలోని 19 విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు నూక రమేష్ తెలిపారు. వీటిలో మంథని జేఎన్టీయూ కాలేజీ, గుండారం జూనియర్ కాలేజీ, దరియపూర్ మోడల్ స్కూల్, కాలేజీ, 8వ కాలనీలోని సింగరేణి స్కూల్, స్పందన స్కూల్, కృష్ణవేణి స్కూల్, శాంతినికేతన్ స్కూల్, కేకే నగర్ లోని ప్రభుత్వ పాఠశాల, నర్సింగా పూర్ లోని జడ్పీహెచ్ఎ స్ స్కూల్, ఎలకలపల్లి లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, రొంపికుంట లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, కమాన్పూర్ లోని జడ్పీ హెచ్ఎస్ స్కూల్లో, కల్వచర్ల లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, రత్నాపూర్ లోని ఎంపీయూపీఎస్ స్కూల్, నాగేపల్లి లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, బేగంపేట లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, సెంటినరీ కాలనీలోని ప్రగతి స్కూల్, కృష్ణవేణి స్కూల్, వాణి స్కూల్ లో పోటీలను నిర్వహిస్తున్నట్లు నూక రమేష్ వెల్లడించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..!

## - బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్

సూర్య, సెంటినరీ కాలనీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా వైఫల్యం చెందిందని ఆ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఉందని బీఆర్ఎస్ కమాన్ పూర్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని వీరపెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని నాటి పెద్దలు ఎందరో చెప్పారన్నారు. అలాంటి పల్లె సీమల ప్రగతిపై ఎన్నికల నిర్వహణ చేయకుండా నిధులు రాకుండా ప్రతిబంధకంగా మారా యని దీనికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపిం చారు. రాష్ట్ర హైకోర్టు ఈ నెల 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లే అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామ పంచాయతీలకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం నిధులు నిలిచిపో యాయన్నారు. దీంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్ తో పాటు మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, కొండ వెంకటేష్, పోలుదాసరి సాయికుమార్, రాచకొండ చంద్రమౌళి, పెరపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ ఆకుల కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి, పెండ్లి నారాయణ, ఎరుకల నంబయ్య, పల్లె నారాయణ, కొయ్యడ కుమార్, తోడేటి రాజీరు, బోగే తిరుపతి, తోడేటి రాజేశం, ఆకుల రాంచం దర్, గుమ్మడి శంకర్, జంజర్ల రాజయ్య, ఎరు కల లక్ష్మణ్, ఆకుల రమేష్, తోట రాజ్ కుమార్, ఆకుల రాజు, జంజర్ల మల్లేష్, పల్లెర్ల రంజిత్, పోలుదాసరి శ్రీకాంత్, ఎరుకల కళ్యాణ్, ప్రవీణ్, సత్తిలు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో కుల వివక్ష చూపిన ఎంఈఓను సస్పెండ్ చేయాలి

**- బహుజన గళం వ్యవస్థాపక అధ్యక్షులు లింగంపల్లి నరేష్**

సూర్య జగిత్యాల టౌన్



శుక్రవారం ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులలో కోరుట్ల మండలంలో సామాజిక లెక్కల ఆధారంగా అవార్డులు ప్రక టించి షెడ్యూల్ కులం సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయునికి అన్యాయం చేసిన మండల విద్యాధి కారి వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు బహుజనగలం వ్యవస్థాపక అధ్యక్షులు లింగంపల్లి నరేష్ ఫిర్యాదు చేశారు. శుక్రవారం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ఎంపికలో అన్నీ అర్హతలు ఉన్న పవర్ సురేష్ స్కూల్ అసిస్టెంట్, 2000 డిఏస్సిలో ఎంపికైన 25 సంవత్సరాల నుండి బోధనలో ఉండి ఎలాంటి ఉద్యోగ, వ్యక్తిగత ఎలాంటి రిమార్క్ లేకుండా వీరిని జిల్లా కు జాబితా పంపి ఆ జాబితాలోనుండి ఒక్కరి పేరు తొలగించాలని జిల్లా అధికారులు చెప్పారని చెప్పి పంపిన జాబితాలో సీనియారిటీ ప్రకారంగా రెండవ స్థానం, సబ్జెక్టు పరంగా విభిన్న సబ్జెక్టు లో భోదిస్తున్న వీరిని కాదని 14 సంవత్సరాల సర్వీస్ ఉన్న సెకండరీ గ్రేడ్ టీచర్ ను ఎంపిక చేయడం అంటే అర్హత ఉన్న ఉపాధ్యాయున్ని కాదని కేవలం ఎస్సీ సామజిక వర్గానికి చెందడమే అయన శాపంగా మారిందని అన్నారు. కుల వివక్షను చూపిస్తున్న మండల విద్యాధికారి గంగుల నరేషం ను సస్పెండ్ చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల్లో రాయికల్ విద్యార్థుల ప్రతిభ

సూర్య,రాయికల్




కరీంనగర్‌లోని రెవెన్యూ భవన్లో జరిగిన 3వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు,కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో రాయికల్ నుండి మాస్టర్ కనుక ప్రభాకర్, ప్రవీణ్ కుమార్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు 19 బంగారు పతకాలు సాధించారు.పడకంటి జాహ్నవి (స్పారింగ్),యశోద సాహిత్య (స్పారింగ్), కనుక అశ్విత్నంద (స్పారింగ్), ఇంద్రాల చైత్రిక (స్పారింగ్), ఉట్నూరి జాహ్నవి (ఇటిక్యాల),గోసికొండ విష్ణుప్రియ,చిలివేరి సమన్వి, చిలివేరి విహాన్, రాజారపు శివాని,రాజారపు నిత్యశ్రీ, బండపెల్లి మానిరుథ్,బొమ్మకంటి రుగ్వేద్, స్థంభం పావని,బూర్గుల శ్రీకృతి,పటేల్ మిశ్రీ,కడకుంట్ల సాత్విక్, కనుక వికాన్షి, పెరుమండ్ల విశ్వర్షి, పెరుమండ్ల విహారి కటాస్ విభాగాలలో పతకాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# విన్నర్స్"ఉపాధ్యాయులకు ఘనంగా "సన్మానం"...

**- ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న విన్నర్స్..**

సూర్య రామడుగు



రామడుగు మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాల ఉపాధ్యాయినీలు అరుణ మమతలు ఉత్తమ అవార్డు లను ట్రస్మా రాష్ట్ర సంఘం అడ్వై జర్ యాదగిరి శేఖర్ రావు జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రంగనాథ శర్మ,పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

సూర్య,రాయికల్



జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యా యురాలుగా ఎన్నికైన రాయికల్ మండలం ఉపాధ్యాయురాలు ఆడెపు సుజాతను రాయికల్ మం డలం పోపా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం పోపా అధ్యక్షులు దాసరి రామస్వామి, ప్రధాన కార్య దర్శి సిరిపురం మహేష్, కోశాధికారి దాసరి కృష్ణ హరి, మండల విద్యాధి కారి శ్రీపతి రాఘవులు, పోపా సభ్యులు గాజెంగి రాజేశం, గుట్ట సత్యనారా యణ, కటకం భూమేశ్వర్, తాటిపాముల రమేష్,కల్పన,లక్ష్మి, చంద్రకళ, స్వప్న,మహేష్, ఉష కోలా రాము, సురేందర్, రాజ్ కిరణ్, రమేష్ నరేష్, మధు,మచ్చ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల్లా పని చేశారు శభాష్...

## - కరెంటోళ్ళు కంటి రెప్పవాల్లలే - సేవాలు భేష్ అనిపించుకోవడం
## - అభినందనీయం జగిత్యాల - విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం

**సూర్య కోరుట్ల టౌన్**

కరెంటోళ్ళు కంటి రెప్పవాల్లలే సేవలు భేష్.. సమన్వయంతో సైనికుల్లా పని చేశారు శభాష్.. అని అందరినోటా అనిపించుకొనేలా అంకితభావంతో పని చేయడం అభినందనీయం జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. వినాయక నవరాత్రోత్సవాలు ఆరంభం నుండి నిమజ్జనోత్సవం నిర్వహించే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కడికక్కడ సిబ్బంది విగ్రహాలు తరలింపులో జాగ్రత్తలు పాటిస్తూ,అవసరమైన మరమ్మత్తులు గుర్తించి సకాలంలో పూర్తి చేసి విగ్రహాలు తరలింపు,మండపాల ఏర్పాట్లలో సేవలు అందించారని ఎస్ఇ సుదర్శనం తెలిపారు. కోరుట్ల పట్టణంలో నవరాత్రోత్సవాల్లో సుమారు 160 మండపాలలో ఎక్కడా సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతీ



నిర్వాహకులు వరకు విద్యుత్ శాఖ భద్రతా సూచనలు, సలహాలు అందించారన్నారు. గురువారం నుండి శుక్ర, శని, ఆది వారం వరకు నాలుగు రోజులు నిమజ్జనోత్సవాల్లోనే నిమగ్నమై నిద్రాహారాలు మాని నిరంతరాయ సేవలు అందించిన సిబ్బందిని ఎస్ఇ సుదర్శనం అభినందించారు. పట్టణంలో శోభాయాత్ర మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ సమస్య తలెత్తకుండా పనిచేశారని కొనియాడారు. అవసరమైన చోట ఇంటర్నెట్, డిష్ కేబుళ్ల తొలగింపు, అవసరమైన చోట ఎత్తు స్థంబాలు వేసి తీగలు సరి చేశారని చెప్పారు.విద్యుత్ సిబ్బంది జాకెట్స్, క్యాప్స్ ధరించిన సేవలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఎస్ఇ సుదర్శనం, డీఇ మధుసూదన్,వినాయక నవరాతోత్సవాలలో విశేష సేవలు అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొనియాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో సైనికుల్లా కోరుట్ల ఏడీఇ బి. రఘుపతి, ఏఇలు శ్యామ్,సత్యనారాయణ,సబ్ ఇంజనీర్లు శశిధర్,ప్రశాంత్, ఫోర్మెన్ రాజవీరు, లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్,మిస్కిన్,లైన్ మెన్ వేణు,రమేష్,శ్రీనివాస్,వేణు,తిరుపతి,రమేష్,కిరణ్, రాకేష్ తదితర సిబ్బంది పని చేసి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజల మన్ననలు పొందారు.

## దీపిక హాస్పిటల్ గుర్తింపు రద్దు చెయ్యాలి

**- గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కేంద్రంలో ఉన్నటువంటి దీపిక హాస్పిటల్ చికిత్స కోసం జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువతి అనారోగ్యంతో దీపిక ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ అయ్యింది. సరైన చికిత్సను అందించాల్సిన వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అర్ధరాత్రి సమయంలో ఆసుపత్రిలో పనిచేసే కాంపౌండర్ యువతికి మత్తు మందు ఇచ్చి అత్యాచారానికి చేసినట్లు మీడియాలో వార్తలు రావడం జరిగింది. చికిత్స కోసం వచ్చిన యువతి అఘాయిత్యానికి గురికావడంతో దీపిక హాస్పిటల్ యాజమాన్యం పేషెంట్ల పట్ల ఎంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుంది. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అదే విధంగా దీపిక హాస్పిటల్ గుర్తింపును రద్దు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్పిటల్ యాజమాన్యంపైన కూడా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కుల సంఘాల ఐక్యవేదిక గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునిగా వీరయ్య

**సూర్య, వీణవంక**



వీణవంక మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునిగా మ్యాక వీరయ్య ని ఆదివారం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ వీణవంక మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ ఇచ్చిన హామీల కొరకు ఉద్యమకారును కలుపుకొని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతం కొరకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి పాకాల మల్లారెడ్డి, తాడెం దిలీప్, దొడ్డే అనిల్, చామంతుల మల్లేశం, భామండ్లపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న యువకుడు అరెస్టు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ రూరల్ పి.ఎస్. పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి అఖిల్ (22) తన యజమాని కుంభం వెంకటేష్ ఆదేశాల మేరకు ట్రాక్టర్, ట్రైలర్ల సహాయంతో గొల్లపల్లి శివారులోని వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.పోలీసులు అతడిని ట్రాక్టర్‌తో సహా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగిందని రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

**- పోలీస్ కేసు నమోదు**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి మౌనిక తనపై అదనపు కోసం భర్త అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని ఫిర్యాదు చేయగా జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసారు. భర్త మౌనికకు 2021లో కొత్తపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి శివాజీతో వివాహం జరిగిందని, వివాహ సమయంలో ఆరు లక్షల నగదు ఆరు తులాల బంగారం ఇతర పెట్టిపోతలు అన్ని ఇచ్చినారని తెలిపింది. తర్వాత ఒక సంవత్సరం బాగానే ఉన్నాడని, తర్వాత నుంచి ప్రతిరోజు తాగి వచ్చి తనని మానసికంగా, శారీరకంగా వేధిస్తూ తన అమ్మగారింటికి వెళ్లిపోవాలని హింసించినాడని పిర్యాదులో పేర్కొంది. తన భర్త మిడిదొడ్డి శివాజీ, అత్త మిడిదొడ్డి చిలుకమ్మ, తన మామ మిడిదొడ్డి రాజయ్య, బావ మిడిదొడ్డి శంకర్, యారాలు, మిడిదొడ్డి సంధ్య ఆడపడుచు ఆమె భర్త ఆయన అంబాల స్రవంతి, అంబాల రంజిత్ అందరూ కలిసి తనను 10 లక్షలు అదనపు కట్నం తీసుకురావాలంటూ హింసిస్తూ శారీరకంగా మానసికంగా వేధిస్తూ ఇంట్లో నుండి వెళ్లగొట్టినారని తెలుపగాపై వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆయన నిజాం రజాకార్ మూకలను ఎదుర్కొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్ర నాయకుడని, పేదల కోసం తన భూమిని కూడా పంచిన గొప్ప విప్లవకారుడని, 1952లో నల్గొండ నుండి పోటీ చేసి జవహర్లాల్ నెహ్రూ కంటే అధిక మెజారిటీతో ఎంపీగా గెలుపొందారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ, శాఖ కార్యదర్శులు చెంచల మురళి, గామినేని సత్యం, నగునూరి రమేష్, నాయకులు నల్లగొండ శ్రీనివాస్, నునావత్ శ్రీనివాస్, పి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన గుజ్జేటి సుష్మిత భర్త మనోహర్ (ఫైర్ కానిస్టేబుల్, చొప్పదండి స్టేషన్) కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్య సమస్యలతో విరక్తి చెంది, గడచిన 01-09-2025 ఉదయం విషపదార్థం సేవించాడు. చికిత్స పొందుతూ ఆదివారం హాస్పిటల్‌లో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## చంద్ర గ్రహణం సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయం మూసివేత

**సూర్య కరీంనగర్**



రాహుగ్రస్త సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయం ఉదయం అమ్మవార్లకు నివేదన అనంతరం ఆలయ అర్చకులు మూసివేశారు. తిరిగి సోమవారం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 6 గంటల నుండి దర్శనాలకు అనుమతి ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ వై.సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ నగరంలోని భగత్ నగర్, గోదాంగడ్డ ప్రాంతంలో జైబూన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మరియు ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జైబూన్ యూత్ క్లబ్ సభ్యులు హమీద్, అబ్దుల్ సువాన్, తాహెర్, అయాన్, అజ్జు, అక్తర్, సమీర్ అలాగే ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు వసీంఅక్రమ్, ఇమ్రాన్, అస్లాం, ఉస్మాన్, షేక్ ఇర్ఫాన్, షేక్ జిలాని, సాజిద్, సలీం, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**సూర్య, వీణవంక**





ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును గట్టు నాగరాజు, మంజు బిన్నీలు అందుకున్నారు. వీరు వీణవంక మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వీరికి అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, పాఠశాల సిబ్బంది, పలువురు అభినందించారు.

## శిశు మందిర్‌లో ఘనంగా పౌర్ణమి యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పౌర్ణమి యజ్ఞం లోక కళ్యాణం కోసం ఘనంగా జరిగింది. కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్, డా.ఎలగందుల శ్రీనివాస్ యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞంగావిస్తూ పౌర్ణమి ముగిసే సమయంలో చంద్ర గ్రహణం వస్తుంది కాబట్టి అందరూ బాగుండాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి,ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు,గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్,నడిపెల్లి దీన్ దయాల్ రావు,అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## మన గురించి మనం తెలుసుకోవడమే ధ్యానం

**సూర్య, హుజురాబాద్**



అన్ని జన్మల్లో మానవ జన్మ ఉత్తమమైనదని, మన గురించి మనం తెలుసుకోవడమే ధ్యానమని, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ధ్యాన గురువు చింత అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని రాధాస్వామి సత్సంగ్ లో పిరమిడ్ సొసైటి ఆధ్వర్యంలో పౌర్ణమి ధ్యాన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జన్మలో మనిషి జన్మత గ్యాని కాడని, అన్ని విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా ధ్యానం చేయవచ్చుని, నిత్యం ధ్యాన సాధన చేయడంతో రోగాలు దరిచేరవని, ఒత్తిడి తగ్గి, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని, మనల్ని మనం తెలుసుకోవడమే ధ్యానమని తెలిపారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు అనిల్ ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మురికి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### 'ఖని' ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తరచూ

# స్పెషలిస్ట్ డాక్టర్లు గైర్హాజరు..!?

## - కానీ అటెండెన్స్ రిజిస్టర్‌లో మాత్రం హాజరు, ఉండేది హైదరాబాదులో!

## - వీరికి సహకరిస్తున్న ఆ అదృశ్య శక్తి ఎవరు?

**సూర్య-గోదావరిఖని:** పట్టణంలోని రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ స్థాయిలో వైద్య సేవలు అందించే డాక్టర్లు తరచూ విధులకు గైర్హాజరు అవుతుండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రి కి వచ్చే పేషేంట్లకు అందించే వైద్యం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రనే ఆరోపణలు బలంగా వెలువడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇక్కడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా నిరుపేద లకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని చూస్తున్నప్పటికీ, ఆ అదృశ్య శక్తి ఇందుకు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఆ అదృశ్య శక్తికి ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఎటువంటి సంబంధం లేకున్నా ప్రతి అంశంలో తాను చెప్పిందే వినాలంటూ హుకుం జారీ చేస్తూ తనకు నచ్చిన వారు




విధులకు హాజరు కాకపోయినా వారు ఏమి ముట్ట చెబుతారో ఏమో తెలియదు గానీ బారా ఖూన్ మాఫీ. ప్రస్తుతం ఉన్న 350 పడకల ఆసుపత్రికి అనుసంధానంగా సింగరేణి కాలరీస్ వారు రూ.520 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ కొంతమంది సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్య సేవలు అందించే డాక్టర్లను నియమించినప్పటికీ వారు ఇక్కడ ఉండకుండా హైదరాబాదులో ఉంటూ వారికి ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే ఇక్కడికి వస్తు వెళ్లడం జరుగుతుంది. అంతేకాకుండా వారి హాజరు పట్టికను పరిశీలిస్తే అందులో వారు రెగ్యులర్ గా విధులకు వస్తున్నట్లు ఉండడం పలువురిని విస్మయానికి గురి చేస్తుందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారనే నమ్మకంతో పలువురు రోగులు ఇక్కడి ఆసుపత్రికి రాగా, వారికి అందుబాటులో ఉన్న వైద్యులు వైద్య సేవలు అందించడం పట్ల సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఆసుపత్రి వ్యవహారాలపై ఏమాత్రం కూడా అవగాహన లేకపోవడం, ఆయన సతీమణి పూర్తిగా ఇక్కడి వ్యవహారాల్లో తలదూర్చి తాను చెప్పిందే వేదంగా అందరూ నడుచుకోవాలని హుకుం జారీ చేయడంతో పాటు తనకు నచ్చని వారిని విధుల నుంచి తొలగిస్తూ ఇక్కడ ఒక గందరగోళ పరిస్థితిని ఏర్పరిచారనే వదంతులు గుప్పుమంటున్నాయి. హైదరాబాదులో ఉంటూ ఇక్కడ విధులు నిర్వహిస్తున్నట్లు రికార్డుల్లో చూపించుకుని వేతనాలు తీసుకుంటున్న సదరు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే డాక్టర్ల పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి బలరాముడే...మా జీవితాల్లో వెలుగు నింపుతున్నాడు

## - సంతోషంలో జేఎంఈటీ ట్రైనీలు

**సూర్య, సెంటినరీ కాలనీ** సింగరేణి సంస్థలో గతంలో వేర్వేరు కారణాలతో తొలగింపబడిన జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలు (జేఎంఈటి)లు మళ్లీ విధుల్లోకి చేరే అవకాశం పొందారు. ఈ మేరకు చైర్మన్ %a% మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో 43 మంది జేఎంఈటీలు విధులకు హాజరు కాకపోవడం, అవసరమైన ధ్రువపత్రాలు సకాలంలో సమర్పించకపోవడం వంటి కారణాలతో తొలగించబడ్డారు. ఇటీవల డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చల అనంతరం, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులు వెలువడిన క్షణం నుండి జేఎంఈటీలలో ఆనందం వెల్లివిరిసింది. కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దుల్లేవు. బలరాం సార్ దయ వల్లే మాకు ఈ ఉద్యోగం తిరిగి వచ్చింది. కార్మికుల కోసం అహర్నిశలు కష్టపడే తత్వం కలిగిన సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ దూరదృష్టి వల్లే మేము మళ్లీ సింగరేణిలో అడుగుపెడుతున్నాం. ఈ అవకాశం మా కుటుంబాలను మళ్లీ నిలబెట్టబోతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం సింగరేణి చరిత్రలో ఒక మానవతా ఉదాహరణగా నిలుస్తుందని



జేఎంఈటీలు పేర్కొన్నారు. మా జీవితాలను పునర్నిర్మించిన బలరామ్ సార్ కు ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఆయన దయ వల్లే మేము మళ్ళీ గౌరవ ప్రదమైన జీవితాన్ని పొందుతున్నామని కృతజ్ఞతలు తెలిపారు.

### నా కుటుంబం మొత్తం సిఅండ్ఎండి కి రుణపడి ఉంటాం:-

**- జర్పుల అశోక్**



2017లో నేను జేఎంఈటీగా ఉద్యోగం సాధించాను. కానీ గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ సకాలంలో సమర్పించలేక తొలగించబడ్డాను. సీఎండీ బలరాం సార్ దయ వల్లే తిరిగి ఉద్యోగం లో చేరబోతున్నాను. నేను, నా కుటుంబం మొత్తం ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

### మంచి అవకాశం లభించింది:-

**- తడబోయిన శ్రీకాంత్**



కొన్ని కారణాల వాళ్ళ విధులకు హాజరు కాలేక ఉద్యోగం కోల్పోయాను. ఈ రోజు మళ్లీ ఆ అవకాశాన్ని ఇచ్చిన బలరామ్ సార్ గారికి నా జీవితాంతం రుణపడి ఉంటాను. కష్టపడి పనిచేసి ఆయన విశ్వాసాన్ని నిలబెడతాను.

### మా దేవుడిగా బలరాముడి ని భావిస్తాం:-

**- పైళ్ల శ్రీ చరణ్**



కుటుంబ సమస్యల వల్ల సకాలంలో ధ్రువపత్రాలు ఇవ్వలేక తొలగించబడ్డాను. ఇప్పుడు మళ్లీ బలరాం సార్ దయతో ఉద్యోగం రావడం మా ఇంట్లో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఆయనను మేము మా దేవుడిగా భావిస్తున్నాం.




# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలనాధికారి



**సూర్య కరీంనగర్** జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లాస్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయు లకు స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు.చేతివ్రాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, శ్రీమతి పమేలా సత్పతి గారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (6 నుండి 10 తరగతులు) , ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు , ప్రభుత్వ అధికారులు మూడు విభాగాలలో గెలుపొందిన వారికి విభాగాల వారిగా నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవం సోమవారం,15-09-2025 రోజున కలెక్టరేట్ ఆడిటోరియం, కరీంనగర్ జరగనుంది. ఈ పోటీలలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. చైతన్యా జైనీ, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఎగ్జాం కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు దిడ్డి.సతీష్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో అపశృతి



**సూర్య మల్లాపూర్** వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకున్న ఘటన మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో వెలుగుచూసింది. వినాయక నిమజ్జన ఉత్సవాల్లో ఊరేగింపుగా వెళుతూ టపాసులు పేల్చుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన చిట్యాల అరవింద్ కంటిలో టపాస్ పేలింది. తీవ్ర రక్తస్రావం కావడంతో చికిత్స నిమిత్తం మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా వుండటంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ తరలించినట్లు సమాచారం. ఊరంతా ఉత్సాహంగా డ్యాన్స్ లు చేస్తూ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించిన యువత మరికొద్ది సమయంలో నిమజ్జనం పూర్తవనున్న క్రమంలో ప్రమాదం జరగడంతో గ్రామమంతా ఉలిక్కిపడింది.

# బోర్డు తొలగించేది లేదు...

# కార్యాలయం తెరుచుకునేది లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి ఎక్స్‌ప్లోజివ్ అండ్ బ్లాస్టింగ్ సర్వీసెస్ జీఎం కార్యాలయం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేశారు. గత సంవత్సరకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది? కార్యాలయం తెరుచుకోవడం లేదు. ఈ పోస్టు ఉన్నట్టా?...లేనట్టా? యాజమాన్యం ధృవీకరించాలి.

- పివీరావు, సూర్య, సెంటినరీ కాలనీ

# రైతులకు యమ యాతన మారిన యూరియా సాధన

**-తెల్లవారుజాము నుండే రైతుల క్యూ లైన్ - పోలీసుల పహారా మధ్య యూరియా టోకెన్ల పంపిణీ**



**సూర్య, హుజురాబాద్/సైదాపూర్**

రైతులకు యూరియా సాధించడం యమ యాతనగా మారింది... యూరియా బస్తా సంపాదించడం లాటరీలో లక్ష రూపాయలు లభించినంత పరిస్థితి కనబడుతుంది. తిండి తిప్పలు నిద్ర హారాలు తీసుకోవలసిన సహకార సంఘాల వద్ద ఆగ్రోస్ కేంద్రాల వద్ద ఫర్టిలైజర్ దుకాణాల వద్ద నిలుచునే దుస్థితి నెలకొంది. శనివారం సైదాపూర్ మండల కేంద్రంలో ని సింగిల్ విండో కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం ఎదురుచూసి ఎదురుచూసి యూరియాలోడు రాకపోవడంతో ఆందోళన నిర్వహించారు. లోడు ఆదివారం రాగానే యూరియా రైతులకు ఇవ్వడం జరుగుతుందని అధికారులు చెప్పడం తో ఆదివారం తెల్లవారు జామున సింగిల్ విండో కార్యాలయం వద్ద రైతులు భారీ క్యూ కట్టారు. కొంతసేపు నిలిచిన తర్వాత ఓపిక లేకపోవడంతో తమ చెప్పులు లైన్ లో పెట్టారు. రైతులు యూరియా కోసం బారులు తీరారన్న సమాచారం మేరకు పోలీసులు వారి బందోబస్తు ఏర్పాటు చేసి రైతులకు లారీ లోడ్ లో వచ్చిన 350 యూరియా బస్తాలకు రైతుకు ఒకటి చొప్పున టోకెన్లు ఇప్పించారు. కాగా వందలాదిమంది రైతులు యూరియా కోసం లాగా కేవలం 350 మందికి టోకెన్లు ఇచ్చి మిగతా వారిని మరొకసారి రావాలని చెప్పడంతో ఆవేదనగా నిరాశగా వెనుతిరి గారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... ప్రభుత్వానికి యూరియా అవసరం పట్ల ముందు చూపు లేకపోవడంతో రైతులకు ఇన్ని అవస్థలు వచ్చాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో యూరియా కొరత ఒక్కసారి కూడా ఎదురవ్వలేదని, వ్యవసాయం చేయాలా...? యూరియా కోసం తిరగాలా..? అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. యూరియా అంధక పంట దిగుబడి రాకపోతే రైతులకు ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు.



## బీజేపీ 11 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో ఒక్కస్కాం కూడా జరగలేదు

**- కాంగ్రెస్ అంటేనే 'స్కామ్' గ్రేస్**

**-మండల బీజేపీ అధ్యక్షుడు కొండు, కొయ్యడ**

**సూర్య, సెంటినరీ కాలనీ**




బీజేపీ 11 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో ఒక్క స్కాం కూడా జరగలేదని బీజేపీ రామగిరి మండల శాఖ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో, కమాన్ పూర్ మండల కేంద్రంలో వేరువేరుగా వీరిద్దరి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన పేద, మధ్య తరగతి కుటుంబ భారాన్ని తగ్గించే విధంగా నిత్యావసర వస్తువులపై, చదువుకునే పిల్లల యొక్క అవసరమైన పుస్తకాలు, వివిధ పరికరాలపై, ఆటోమొబైల్స్, అనేక విభాగాల్లో జీఎస్టీ ని తగ్గించడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక బాగుపడాలని మోడీ గారు జీఎస్టీ విధానాన్ని మొదలుపెట్టినప్పుడు వివిధ రాజకీయ పార్టీలు దీనిని విమర్శించారు, కానీ ఈ యొక్క జీఎస్టీ విధానం వల్ల దేశ ఆర్థిక స్థితి మెరుగుపడిందన్నారు. ప్రజాపాలన అంటే ఉచితాలు ఇచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించి ప్రజలపై భారం మోపడం కాదన్నారు. దేశం యొక్క ఆర్థిక స్థితిగతులను బట్టి సుంకలాల యొక్క ఎదుగు తగ్గుదలను నిర్ణయించడం సరైందన్నారు. ఈరోజు భారతదేశ ఒక అగ్రగామి దేశంగా మారిందంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి యొక్క ఆలోచన విధానమేనని వివిధ దేశాల ప్రతినిధులు మోడీ పాలనను అభినందిస్తూ వారు కూడా మోడీ యొక్క పాలన విధానాన్ని అనుసరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివప్రసాద్, మహిళా అధ్యక్షురాలు రొడ్డ వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము , బీజేపీ సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పంత కాని విశ్వతేజ, కొమ్ము శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, అగ్గి శ్రవణ్, మేదర్ లింగస్వామి, ఆసం శ్రీనివాస్, గొట్టె సంపత్, తుండ్ల ఐలయ్య, ఎం డి జానీ, గసిరెడ్డి నాగరాజు, క్రాంతి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందిళ్ల గ్రామంలో ఓ వ్యక్తి పై హత్యాయత్నం

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామానికి చెందిన దండే రాహుల్ రాజు (35) పై అదే గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే వ్యక్తి తల్వార్(కత్తి) తో దాడి చేయగా తీవ్ర రక్త గాయాల తో ఉన్న రాహుల్ ను స్థానికులు 108 సిబ్బంది సహకారంతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో రాహుల్ ఇంట్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న లక్ష్మణ్ ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా దాడి చేయడంతో రాహుల్ కు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. స్థానికులు లక్ష్మణ అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిపై కూడా దాడికి ప్రయత్నించడంతో గ్రామంలో భయానక పరిస్థితి నెలకొంది. గతంలో సైతం లక్ష్మణ్ రాహుల్ పై దాడి చేయగా, ఇటీవల అట్టి కేసులో కండిషన్ బెయిల్ పై బయటికి వచ్చాడు. వినాయక నిమజ్జనం సందర్భంగా లక్ష్మణ్ రాహుల్ పై దాడి చేసేందుకు ప్రయత్నించగా విఫలం కావడంతో తిరిగి ఆదివారం సాయంత్రం దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటన పై గోదావరిఖని టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గానికి ఘనంగా సన్మానం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని జగిత్యాల పట్టణానికి చెందిన "అమరాత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఏడ్యూకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జగిత్యాల పట్టణంలోని మదీనా గెస్ట్ హౌస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మెరిటోరియస్ అవార్డ్స్ ఫంక్షన్ లో భాగంగా జగిత్యాలకు చెందిన "అమరాత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఏడ్యూకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో నాయకులు ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేణికుంట శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆముద లింగారెడ్డి,జిల్లా కార్యని ర్వాహక సభ్యులు డాక్టర్ అజామ్, జిల్లా ఈసీ సభ్యులు బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్ లను శాలువా తో ఘనంగా సన్మానించి మెరిటోరియస్ అవార్డ్స్ జ్ఞాపికలను అందజేశారు. మొదట ఏడ్యూకేషన్ కమిటీ నాయకులు నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించి మిల్లత్ అవార్డ్స్ జ్ఞాపికను అందజేశారు.ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎం. ఏ. బారి, కార్యదర్శి మంజూర్, మునీముద్దీన్, మసియుద్దీన్ అప్సర్, పట్వారి సాజిద్, అఖిలుద్దీన్ జావిద్, ఆదిల్ పటేల్, సజిల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో ని పలు గ్రామాల్లో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం వేములవాడ బిఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహా రావు పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన యాస రామస్వామి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను, మల్కాపేట లో ఎల్పుల రాజమల్లయ్య, జంగిటి మల్లయ్య, గోపు బాబుల్ లు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను, నిమ్మపల్లి లో బోయిని మల్లేశం మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను, కొండాపూర్, బావుసాయిపేట గ్రామాల్లో తౌటు చిన్నయ్య,చిగుర్ల దేవయ్య తల్లి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అయన వెంట సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్,నాయకులు ప్రతాప్ రెడ్డి, కదిరే శ్రీని వాస్,మందాల శ్రీనివాస్, దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,అరె మహేందర్ పుదూరి ప్రవీణ్,ఊరడి తిరుపతి, నల్ల గోవర్ధన్,షేక్ యూసుఫ్, చొక్కా దేవరాజు,శివతేజ రావు, రత్నాకర్ రెడ్డి, ఉత్తేమ్ శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి, బెదిరే దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతిని చేసి చంపుతానని బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

మైనర్ బాలికను గర్భవతిని చేసి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలానికి చెందిన ఓ మైనర్ బాలికను మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుర్మిండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మ బలికి గర్భవతిని చేసి, పెళ్లి చేసుకోవాలని అడుగగా చంపుతానని బెదిరించినందున బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐఐ ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

## గణేష్ నిమజ్జనానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..!

**- ఎల్లారెడ్డి పోలీసులు**

**సూర్య ఎల్లారెడ్డి04**

గణనాధుల నిమజ్జనం శాంతియుతంగా, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా గణేష్ నిమజ్జనం జరిగినందుకు ఎల్లారెడ్డి పోలీస్ తరపున, గణేష్ మండపాల నిర్వాహకులకు ఎల్లారెడ్డి మండల, పట్టణ ప్రజలందరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు రెవెన్యూ, పురపాలక, విద్యుత్ శాఖ, అన్ని శాఖల అధికారులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు . మీ భక్తి, క్రమశిక్షణ, సహకారం తో పాటు మా పోలీస్ సిబ్బంది యొక్క కృషి, కట్టుదిట్టమైన ఏర్పాట్ల వలన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా, శాంతియుతంగా, ఆనందభరితంగా పూర్తయింది. ఈ విజయవంతమైన నిర్వహణలో భాగమైన మండప నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలందరికీ, ముఖ్యంగా మా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు.తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిఐ రాజారెడ్డి, ఎస్సై బోజ్జా మహేష్,తో పాటు ఎల్లారెడ్డి పోలీసులు పాల్గొన్నారు



## గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి విమజ్జనం వరకు నిర్వాహణకు సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు: పోలీస్ కమిషనర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్**

నిజామాబాద్ పోలీస్ కమిషనరే టు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్ మరియు బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతీష్టాపన నుండి నిమజ్జనం వరకు పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం జరిగింది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో దాదాపు 6000 గణేష్ విగ్రహాలు ప్రతిష్టించడం జరిగింది. ప్రతిష్టాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9 మరియు 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగింది. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరిం చుకొని జయప్రదం చేయడం జరిగింది. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి వద్ద కూడా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బాసర , ఉమ్మెడ ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన మరియు నిమజ్జనం వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి , విగ్రహ గణేష్ కమిటీలు , మజీద్ కమిటీలు, మరియు అన్నిమతాల ప్రజలు, ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం జరిగింది. అదే విధంగా వివిధ శాఖల అధికారులు / సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ, గ్రామ పంచాయతి మున్సిపాలటి , అబ్కారీ శాఖ, ఫైర్ సర్వీస్ మరియు ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగింది. మరియు పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా / ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగింది. ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ , తెలవడం జరిగింది.